జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 5 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

# నర్సరీ ఆకస్మిక తనిఖీ

- అధికారులు పారదర్శకంగా పనిచేయాలి
- పంచాయతీ పూర్తి వివరాలు కార్యదర్శులకు తెలిసి ఉండాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్





- వార్డెన్ లకు అదనపు బాధ్యతలు
- అమలుకు నోచుకోని కామన్ మెనూ
- విద్యార్థులకు న్యాయం చేయని పరిస్థితి
- పరీక్షలు దగ్గర పడుతున్నా పట్టింపు కరువు
- వార్డెన్ పోస్టుల భర్తీ ఎప్పుడో.?

## వసతి గృహాలలో...

# పర్యవేక్షణ కరువు



నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

**నల్లగొండ జిల్లాలోని ఎస్సీ, ఎస్టి, బిసి సంక్షేమ శాఖల వసతి గృహాలపై వార్డెన్ ల పర్యవేక్షణ కరువైంది. గత కొంతకాలంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ కావడంలేదు.** ఖాళీలు ఉన్న చోట వేరే వార్డెన్లకు అదనపు బాధ్యతల్ని అప్పగించి వారితోనే వసతి గృహాల నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. కామన్ మెనూ అమలు, వార్షిక పరీక్షలకు విద్యార్థులు ఎలా సిద్ధమవుతున్నారో గమనించడం వీరికి రెండు చోట్ల కష్టమవుతోంది. పూర్తిస్థాయి న్యాయం చేయలేని పరిస్థితి తలెత్తింది.

**జిల్లాలో 58 ఖాళీలు...**

నల్లగొండ జిల్లాలో 59 సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలు లు ఉండగా అందులో సుమారు 5వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. 59 మంది వసతి గృహ వార్డెన్లకు గాను 27 మంది రెగ్యులర్ వసతి గృహ వార్డెన్లు ఉండగా మిగతా 32 వసతి గృహాల బాధ్యతలను వీరికే అప్పగించి వారితోనే నెట్టుకొస్తున్నారు. ఇక బిసి వసతి గృహాలు 46 ఉండగా అందులో సుమారు 8 వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. బీసీ వెల్ఫేర్ కు సంబంధించి 46 మంది వార్డెన్లకు గాను గత కొంతకాలంగా 27 మంది వార్డెన్ లు ఉండగా గత ఆగస్టు నెలలో జరిగిన బదిలీలలో భాగంగా

## క్యాన్సర్ ను ఆయుర్వేద మందులతో తగ్గించే

# ప్రయత్నం అభినందనీయం

- కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్
- బోధిధర్మ బయో ఎంజైమ్ ప్లాంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు




## పంచాయతీ ఎన్నికల

# బ్యాలెట్ పేపర్లు సిద్ధం...

- సర్పంచ్ గుర్తులివే..
- వార్డు సభ్యులకు గుర్తులివే...

5లో..





# రంజాన్ సమీపిస్తున్న వేళ... మస్జిద్ సరాయే మీరాలం లో ఏర్పాట్లకై చర్యలు తీసుకోవాలంటూ....!

## - సబ్ కలెక్టర్ కు మస్జిద్ సభ్యుల వినతి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 04, ( ప్రజాజ్యోతి ):** రంజాన్ మాసం సమీపిస్తున్న వేళ మిర్యాలగూడ పట్టణం లోని పురాతన, వక్ఫ్ బోర్డు ఆధీనంలో వున్న సరాయే మీరాలం మస్జిద్ లో వసతులు ఏర్పాటు చేయాలని మస్జీద్ కమిటీ సభ్యులు మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మస్జిద్ కమిటీ పదవీ కాలం 16 నవంబర్ 2024న ముగిసిందని, అప్పటి నుండి ఆలనా పాలన చూడాల్సిన బాధ్యత వక్ఫ్ బోర్డుదన్నారు. ఇప్పటివరకు బోర్డు తరపున ప్రతినిధిని నియమించలేదన్నారు. రంజాన్ ఉపవాసాల మాసం మార్చి ఒకటి నుండి ప్రారంభం అవుతుందన్నారు. మస్జిద్ కు సున్నం వేసే పనులు, నీటి సరఫరా, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు బాధ్యులెవరు లేకపోవడంతో నిర్వహణ కష్టం అవుతుంద న్నారు. ఉపవాస దీక్షల సమయంలో ముస్లింలు ఇబ్బంది పడకుండా జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించి ఏర్పాట్లు చేయించాల్సిందిగా సబ్ కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్




కమిటీ మాజీ సభ్యులు ఎండి. అస్లాం, ముస్లిం పెద్దలు షేక్ అబ్దుల్లా, ఎం.ఎ. సమీఖాద్రీ, ఎండి. ముజీబ్, ఎండి. ఆరిఫ్, ఎండి. జహంగీర్, ఎండి మోహిద్, ఖాజా హమీదుద్దీన్, ఎస్కే. అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ బ్యాంకింగ్ ఖాతాదారుల పాఠశాలగా తేజ విద్యాలయ సరి కొత్త రికార్డు



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి):** సంపూర్ణ బ్యాంకింగ్ ఖాతాదారుల పాఠశాలగా తేజ విద్యాలయ సరికొత్త రికార్డు సృష్టించింది. మంగళవారం పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోదాడ మేనేజర్ వీరస్వామి ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యత వివరించారు. పాఠశాలలో అర్హత ఉన్న 192మంది విద్యార్థులు బ్యాంకు ఖాతాలు తెరవడం శుభపరిణామం అని పేర్కొన్నారు. మొత్తం అర్హత ఉన్న విద్యార్థులు బ్యాంక్ ఖాతా దారులుగా అకౌంట్స్ తెరవడం కొత్త రికార్డుగా నిలిచిపోతుందని ఈ సందర్భంగా తెలిపారు. నేటి విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత చాలా ముఖ్యం అని వివరించారు. దీని రిజర్వ్ బ్యాంకు వారు పాఠశాల విద్యలో భాగం చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆర్థిక పరంగా పొదుపు విలువ తెలుసు కోవడం, డబ్బును డిజిటల్ టెక్నాలజీ సహాయంతో వాడటం ,ఆర్థిక పరమైన సైబర్ నేరాల నుంచి జాగ్రత్త వహించడం వంటి అంశాలపై చైతన్యం చేయడం జరిగింది. తేజ విద్యాలయ ఆర్థిక అక్షరాస్యత విద్యలో భాగంగా విద్యార్థులకు అందరికి ఉచితంగా జీరో ఎకౌంట్ బ్యాంకు ఖాతాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోదాడ వారి సహకారంతో ఖాతాలను తెరిపించడం జరిగింది. ఇందులో 11సంవత్సరాలు దాటిన ప్రతి విద్యార్థికి బ్యాంకు ఖాతా తెరచే అవకాశం రిజర్వ్ బ్యాంక్ వారు కల్పించారు. దీనిని ఉపయోగించుకున్న పూర్తి స్థాయి పాఠశాలగా కోదాడ తేజ విద్యాలయ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బ్యాంకు ఖాతా పుస్తకాలను ఫీల్డ్ ఆఫీసర్ సాయి నాథ్ మరియు బ్యాంక్ మేనేజర్ వీరస్వామి విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, అకడమిక్ సహాయకులు జోస్ సామ్యూల్ , అకౌంటెంట్ గడ్డం కల్పన పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**నకిరేకల్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** 10 యేండ్లలో తెలంగాణ కు అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికిభారతీయ జనతా పార్టీ నకిరేకల్ మండల అధ్యక్షులు బుడిగే సైదులు ఆధ్వర్యంలో నకిరేకల్ సెంటర్ లో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రం నుండి మేడారం జాతరకు రూ. 3. కోట్లు వరద బాధితులకు రూ 416 కోట్లు తెలంగాణ రైల్వేలకు రూ. 5. 336 కోట్లురోడ్ల అభివృద్ధి కోసం రూ. 516 కోట్లు రామప్ప సోమశిల అభివృద్ధికి రూ 142 కోట్లు, ఐఐటి హైదరాబాదుకు 122 కోట్లు, ఎన్ఐఆర్డి పిఆర్ కు రూ. 10. 84 కోట్లు, సింగరేణికి 1600 కోట్లు ఈ విధంగా తెలంగాణకు నరేంద్ర మోడీ నిధులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కానీ భారతీయ జనతా పార్టీని బదనానం చేయడానికి ఏమి ఇవ్వలేదని అనడంపై మంచిది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, నాయకులు గుడుగుంట్ల సాయన్న, జిల్లా



డాకయ్య, యానాల శ్రీనివాసరెడ్డి, తాటికొండ రామ్మూర్తి, పుట్ట వెంకన్న, చనగాని రాములు, ఉప్పల నాగరాజు, రాచూరి శేఖర్, తీగల రమేష్, రాచకొండ పెద్దలు, తీగల శ్రీను, కందిమల్ల రాజశేఖర్ రెడ్డి, వేముల విజయ్, రాచకొండ వీరస్వామి, పాలడుగు మహేష్, గాదగోని వీరయ్య, వేణు, నవీన్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ అభినందనీయం

**జనాంపల్లి,ఫిబ్రవరి,04(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మల్లికార్జున్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, కోట్ల రూపాయలు అందరి దగ్గర ఉన్న సహాయం అందించడానికి వెనుకాడుతున్న విద్యాభివృద్ధి కోసం తన వంతుగా ఏదో చేయాలని సంకల్పంతో ఫౌండేషన్ చేల్లం పాండురంగారావు చాలా సంతోషకరమన్నారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని కష్టపడి ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు విద్యార్థుల భవిష్యత్తు ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ పెట్ట ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి చేతుల మీదగా 100 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ సైన్స్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, శంకర్,అర్జున్,సత్యనారాయణ, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ ను ఆయుర్వేద మందులతో తగ్గించే ప్రయత్నం అభినందనీయం

- కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్
- బోధిధర్మ బయో ఎంజైమ్ ప్లాంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు






**మిర్యాలగూడ, ఫిబ్రవరి 04( ప్రజాజ్యోతి ):** ప్రాణాంతకమైన, ఖర్చుతో కూడిన క్యాన్సర్ వ్యాధిని ఆయుర్వేద మందులతో తగ్గించే ప్రయత్నం చేయటం అభినందనీయమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). మంగళవారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం లో బోధిధర్మ బయో ఎంజైమ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడలో న్యాచురల్ బయో ఎంజైమ్ ప్లాంటు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. బయో ఎంజైమ్ ప్లాంట్ ను మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కరరావు,తిప్పన విజయ సింహారెడ్డి లు ప్రారంభించారు. అనంతరం వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా క్యాన్సర్ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోధిధర్మ ఆయుర్వేద పీఠం డాక్టర్ పండిత్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు నిరంతరం సేవ చేయడమే లక్ష్యంగా బయో ఎంజైమ్ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేయుటకు నిర్ణయించమన్నారు . ఆయుర్వేద వైద్యం మరుగున పడుతున్న సమయంలో డాక్టర్ పండిత్ శ్రీనివాస్ బయో ఎంజైమ్ ప్లాంటును ప్రారంభించి ఈ ప్రాంత ప్రజలను న్యాచురల్ గా ఆయుర్వేద మందులతో క్యాన్సర్ జబ్బును తగ్గించే ప్రయత్నం అందర%శీ% అభినందించదగ్గ విషయం అని మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు అన్నారు . ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెన్సార్ బోర్డు డైరెక్టర్ ఉపేందర్ గుప్తా, డిసిఎంఎస్ జిల్లా మాజీ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, ఆంగోతు హాథిరాం, సజ్జల రవీందర్ రెడ్డి,వనం మదన్మోహన్, బి ఎం ఎస్ డాక్టర్ సుప్రియ, బయో ఎంజైమ్ పీఠం ఎండి కొండా మాధవి,డాక్టర్ మునీర్, మాజీ సర్పంచులు గడగోజు ఏడుకొండలు, చింతల వెంకటేశ్వర్లు, కీర్తి సంతోష్ రాజ్ , భీష్మ, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని ఏ శక్తి ఆపలేదు

## - కుంటి సాకులతో అడ్డుతగిలితే కాంగ్రెస్ ప్రభుత్వపతనం తప్పదు

## - ఎంజేఎఫ్ నియోజకవర్గ కోశాధికారి రాంబాబు....



**నడిగూడెం, ఫిబ్రవరి 4 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం, పిబ్రవరి 4: ఈ నెల 7 హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పులు– వేల గొంతుల కార్యక్రమాని ఎవరు ఆపలేరని మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ కోదాడ నియోజక వర్గం కోశాధికారి మందుల రాంబాబు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రం లో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణన్న తలపెట్టిన లక్ష డప్పులు –వేల గొంతుల కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులు చూపిస్తూ పోలీస్ శాఖ నుండి అనుమతులు రాకుండా అడ్డుపడుతతూ... ఈ కార్యక్రమం లో అసాంఘీక శక్తులు చేరి విధ్వంసం సృష్టించే అవకాశం, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని పోలీస్ అధికారులు చేత చెప్పించడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమం ఎవరిపై యుద్ధం కాదని ఎస్సి వర్గీకరణ న్యాయబద్ధమైనదని, మాదిగ ల ఆకాంక్ష ను ప్రపంచానికి తెలియజేయడం కోసమే జరుగుతుందన్నారు. 7 న జరిగే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుపడితే కాంగ్రెస్ ప్రభుత్వ కూల్చడానికి మాదిగలే ముందు నడుస్తారని ఆయన హెచ్చరించారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**-మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్**



**హుజూర్ నగర్ ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి)** ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ కోరారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్ల కు, ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు గల పిల్లలు పోషక ఆహార లోపం మరియు రక్తహీనతతో మంద కోడిగా ఉంటారని కావున 1నుంచి 19 సంవత్సరాల వయసు వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ఆల్బెండజోల్ 400 ఎం జి మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పద్మ, పీహెచ్ఎన్ఓ నూర్జహాన్ బేగం, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, వైద్య సిబ్బంది, అంగన్వాడి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి చూపిన కేంద్రప్రభుత్వం

**- డబ్బికార్ మల్లేష్**




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 04, ( ప్రజాజ్యోతి ):** విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం మంగళవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి విద్యారంగానికి మొండిచేయి చూపిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం లోకి వచ్చిన ప్రభుత్వానికి నూతన జాతీయ విద్యా విధానం పై ఉన్న శ్రద్ధ విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని లేదా అని ప్రశ్నించారు. దేశంలో విద్యా, వైద్య రంగాల కి అధిక నిధులు కేటాయించేలా తక్షణమే పునః పరిశీలించి విద్యారంగానికి కొఠారి కమిషన్ చెప్పిన విధంగా కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. లేనిపక్షంలో ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, సంపత్,మండల కార్యదర్శి మణి, అనిల్,అఖిల్,శివ,బన్నీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం

**నకిరేకల్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఐ(ఎం) కేతేపల్లి మండలంలో కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్య తరగతి ప్రజలకు ఉపయోగ కరంగా లేదన్నారు. పెట్టుబడి దారి, కార్పొరేట్ బడా బాబులుకు అధాని అంబానీల కోసం ఉపయోగపడే విధంగా ఉందన్నారు. వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. దీంతో వ్యవసారంగం పూర్తిగా నిర్వీర్యం అయ్యే విధంగా ఉందన్నారు. ఉపాధి హామీ రంగానికి గతం కంటే తక్కువ నిధులు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటాల్లో ప్రజలందరూ పాల్గొని మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, వీరబోయిన చౌడయ్య, వంగూరి వెంకన్న, నీలం సైదులు, గుండాల వెంకన్న, సుగుణమ్మ, బొల్లెద్దు యాదయ్య, పాల్గొన్నారు.



## అగ్రవర్ణ నాయకుల మెప్పు కోసమే

# ఎమ్మెల్యే పై ఆరోపణలు

**దళిత ఎమ్మెల్యేపై చేస్తున్న మానసిక దాడిని ప్రజలు గమనిస్తున్నారు**

**తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**



**తుంగతుర్తి, జనవరి 4, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టని దెబ్బతీసేలా అగ్నవర్ణ నాయకుల మెప్పుకోసం తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న పేర్కొన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సోమవారం మోత్కూర్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశం ఎవరి ప్రయోజనాలు కోసం దొంగ చాటుగా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశ్నించారు. 52,000 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించామని సంకలు గుద్దుకొని చివరికి కాంగ్రెస్ పార్టీనీ నేతలు ఎటు వైపు తీసుకెళ్లననే ఆలోచన విధానంతో ఈ దొంగ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందో ప్రజలకు తెలియజేయాలన్నారు. మిమ్మల్ని ఎమ్మెల్యే సామెల్ ఏనాడైనా ఒక్కమాట తులనాడినాడ..? చెప్పాలన్నారు. ఈరోజు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడిన శాసనసభ్యులు మందుల సామేల్ నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 1300 కోట్లను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేయడమే ఆయన తప్ప అని అన్నారు. వెనుకబడిన నియోజకవర్గం ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తున్నందుకా ఎమ్మెల్యే పై మానసిక దాడికి దిగుతున్నారని అన్నారు. ఒక్కరిద్దరి ప్రయోజనాల కోసం ఈ మీటింగులు పెట్టినంతమాత్రాన కాంగ్రెస్ పార్టీ విలువలు పెరుగుతాయా అని అన్నారు. మందుల సామేల్ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి వారిని వారి కుటుంబ సభ్యులను బదనాం చేయడానికి చేస్తున్న ఈ ప్రయత్నాన్ని కాంగ్రెస్ శ్రేణులు నిశ్చితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అవన్నీ బందు పెట్టి అందరం కలిసికట్టుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని కాపాడుకుందామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా ఏర్పాటుచేసిన సమావేశాన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ చింతకుంట్ల బాబు, జిల్లా నాయకులు దాసరి శ్రీను,మండల సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, అందే పరశురాం,చింతకుంట్ల సైదులు,వేణు, జనార్ధన్, శ్రీను, యాదగిరి, ఎల్లయ్య, అశోక్, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## పోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో

# జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు

**విద్యార్థులు ప్రజ్ఞా పాటవాలు పెంపొందించుకోవాలి**

**జిల్లా సెక్టోరియల్ అధికారి కందిబండ శ్రవణ్**

**జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజ్**

**మాజీ రాష్ట్ర సైన్స్ కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఆధునిక కాలంలో మారుతున్న కాలానుగుణంగా ప్రజ్ఞా పాటవాలు పెంపొందించుకోవాలని జిల్లా సెక్టోరియల్ అధికారి కంది బండ శ్రవణ్ కుమార్,జిల్లా సైన్స్ అధికారి ఎల్,దేవరాజు ,మాజీ రాష్ట్ర సైన్సు కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి లు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం 2025 వేడుకల్లో భాగంగా ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు ఎఫ్ పి ఎస్టీ జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రధమ స్థానం ఈశ్వర్ఇమాంపేట మోడల్ స్కూల్,ద్వితీయ స్థానం రాకేష్ మహాత్మ జ్యోతిరావు పూలే నేరెడు చర్ల,తృతీయ స్థానం రేఖ శ్రీ జడ్. పి. హెచ్. ఎస్ కోదాడ కు చెందిన విద్యార్థులు గెలుపొందగా విజేతలను రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సైన్సు టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 69 మంది విద్యార్థులు పాల్గొన్నారని,ముగ్గురికి కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్లు వెల్లడించారు. విజేతలకు దశరథ పౌండేషన్ మెమోరియల్ ఆధ్వర్యంలో జ్ఞాపకాలు,ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇటీవల నిర్వహించిన సైన్స్ టాలెంట్ పరీక్షల్లో పాల్గొన్న మండల స్థాయి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న ఈ కాలంలో నూతన ధోరణులకు అనుగుణంగా విద్యాబుద్ధులు అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా సెల్ ఫోన్ కు దూరంగా ఉండి తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సహకారంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్ కు దూరంగా ఉంటూ పర్యావరణను పరిరక్షిస్తూ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జయ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి రామలింగారెడ్డి,కోఆర్డినేటర్ కె,గురుమూర్తి, జాయింట్ సెక్రెటరీ జాఫర్,ట్రెజరర్ చంద్రశేఖర్,సభ్యులు వి,శ్రీనివాస్,ఏ. వెంకన్న,లింగమూర్తి, ఝాన్సీ,ఎం. జే. చంద్రశేఖ ర్,నరేందర్ రెడ్డి, సత్యనారాయణ,అబెల్ శశి,జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్లమూడి రమేష్ బాబు,ఉపాధ్యక్షులు మారం నారాయణరెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కోదాడలో టార్గెట్ లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం

**మహిళలపై జరుగుతున్నదాడుల పట్ల లఘు చిత్రం నిర్మించడం అభినందనీయం**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి ):** సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులపై సందేశాత్మకమైన లఘు చిత్రం నిర్మించడం అభినందనీయమని పలువురు పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో అయ్యప్ప స్వామి దేవాలయం నందు టార్గెట్ (ది పోలీస్ గేమ్) చిత్ర బృందం సభ్యులంతా కలిసి ఆలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి చిత్రాన్ని తెరా సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపకులు వేముల వెంకటేశ్వర్లు క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్శకుడు తిరుప్ ఏర్పుల సమాజాన్ని చైతన్య పరిచే చిత్రాలు నిర్మించి అందరి మెప్పు పొందుతున్నారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హీరో హీరోయిన్ గా శ్రీరంగం శ్రీనివాస్,సైమా, వేముల వెంకటేశ్వర్లు, చింతాబాబు మాదిగ, పంది తిరపయ్య, పులి నాగులు, మహమ్మద్ రఫీక్, దొంగరి వెంకటేశ్వర్లు, దేవరకొండ రమేష్, సంపేట వెంకట్, అంకతి రవి తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ పై అవగాహన సదస్సు

**నకిరేకల్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నలోగ్స్ సొసైటీ, శరం ఇన్స్టిట్యూట్ ఫార్మా, డాక్టర్ రాపోలు ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గర్భ కోశ ముఖ ద్వార క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్పివి వ్యాక్సినేషన్ క్యాన్సర్ సర్వీక్స్ రాకుండా నివారిస్తుందన్నారు. 9 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలకు హెచ్పివి వ్యాక్సినేషన్ ను రెండు డోసులు ఇవ్వడం ద్వారా వారు క్యాన్సర్ బారిన పడకుండా రక్షింపబడతారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 34 మంది బాలబాలికలకు ఉచితంగా, మిగిలిన వారికి నామమాత్రపు రుసుము తో వ్యాక్సినేషన్ ను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నలోగ్స్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాపోలు మంజుల, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజేశ్వరి, ఉపాధ్యక్షులు వసంతకుమారి, కోశాధికారి అరుణ జ్యోతి, ప్రతినిధులు డాక్టర్ లీలావతి, కే. సుష్మ, విశ్వ జ్యోతి, శ్రీ భవ్య, వెంకటరమణ, వైద్యులు




డాక్టర్ రమేష్, సోమ సంతోష్, సుశ్రుత , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఇన్చార్జి హెచ్ఎం సత్యవతి, శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యువ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



**నకిరేకల్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** ఓయూ విద్యార్థి నాయకులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మనబోయిన సైదులు జన్మదినం సందర్భంగా మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో సత్కరించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి గంగాధర్ ఇతర నాయకులు ఉన్నారు.

## లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి టీజీ ఎంఆర్పీఎస్ సంపూర్ణ మద్దతు

**లక్షల డప్పుల్లో మా డప్పులు మొగుతాయి**

**మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలి**

**టీజీ ఎంఆర్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి):** ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్షల డప్పులు వేలగుంతల కార్యక్రమానికి మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టీజీ ఎంఆర్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు బచ్చల కూరి నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడలో జరిగిన సమావేశంలో తమ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ లక్షల డప్పుల కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకన వేసుకొని అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తమ దారులు వేరైనా అందరి లక్ష్యం ఎస్సీ వర్గీకరణ



ఒకటేనని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ప్రభుత్వం వెంటనే వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కలకొండ ఆదినారాయణ, సీనియర్ నాయకులు గంధం రంగయ్య, గుండెపంగు రమేష్, చీమ శ్రీను, గంధం పాండు, బల్గొరి హుస్సేన్, పంది ఏసు, కుదుముల సైదులు, కలకొండ వెంకటనారాయణ, అరి మెల్ల ప్రశాంత్, రజిని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భీమా రంగంలో విదేశీ పెట్టుబడులను వ్యతిరేకించండి




**కోదాడ టౌన్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులను 100 శాతానికి పెంచే ప్రతిపాదికను వెంటనే విరమించుకోవాలని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మంగళవారం కోదాడ పట్టణంలోని ఎల్ఐసి కార్యాల యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ చట్ట సవరణలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని భారతదేశ బీమా మార్కెట్ పై విదేశీ కంపెనీల పెత్తనం ఉండకూడదని డిమాండ్ చేశారు. భీమా ప్రీమియంపై జీఎస్టి ఎత్తివేయాలని ప్రజా వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు విజయ శంకర్, బి కన్నయ్య, శ్రీనివాస్,సువర్ణ రాణి, కరుణ, రవికుమార్, సందీప్, శ్రీనివాస్, శివ, ఉపేందర్, హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు.

# దేశ బడ్జెట్ పై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి హాస్యాస్పదం

**-ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

**-పట్టణ అధ్యక్షులు అంబల్ల నరేష్ గౌడ్**



**హుజూర్ నగర్ ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం దేశ బడ్జెట్ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు అంబల్ల నరేష్ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అడ్డరోడ్ సెంటర్ నందు పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకుధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజుర్ నగర్ రూరల్ అధ్యక్షులు గంగసాని నారపరెడ్డి, మట్టంపల్లి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకట శివ, జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, కొండా హరీష్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఇంటి రవి, గుండా గోపి, వల్లపదాసు గోపి,బత్తుల ఉపేందర్,పురాణం గోపి, ముత్తుత్తి యుగేందర్,జెనిగల శ్రీనివాస్,తుంగం వీరయ్య, తుల్స్య నాయక్,సైదా నాయక్, గంగినేని రామకృష్ణ,రావిశెట్టి లలితమ్మ, చిట్టిపోతుల భద్రమ్మ, గోధూరి బ్రహ్మచారి,నాగు నాయక్, మందా శ్రీకాంత్, పి. ప్రభాకర్, మామిడి సుధీర్, శౌరి గౌడ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం



**నకిరేకల్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కట్టంగూరు మండలంలోని యరసానిగూడెం గ్రామంలో మంగళవారం పశుగర్భకొశ వ్యాధి నివారణా మరియు చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పశుఘణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్య నిర్వాహక అధికారి డాక్టర్ రాజశేఖర్, మండల పశువైద్య అధికారి డాక్టర్ శ్రావణి, మధుర్ డైరీ మిల్క్ సొసైటీ ఛేర్మణ్ యాపాల శ్రీనివాస్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ జీవన్, రైతులు వెంకట్ రెడ్డి, సందీప్ రెడ్డి, మారయ్య, యాదయ్య, రామచంద్రయ్య, జనార్ధన్ రెడ్డి, గోపాల మిత్రులు చేరుకు శ్రీనివాస్, కావాటి యాదగిరి, సిబ్బంది పజ్జూరి రేణుక, పాల్గొన్నారు.

# సిఫార్సు లేఖలను అనుమతిస్తూ జీవో విడుదల చేయాలి..

**-ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ తూముల వెంకటేశ్వర్లు**

**హుజూర్ నగర్ ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి)** తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతిస్తూ టీటీడీ వెంటనే జీవో విడుదల చేయాలని,ఆర్ట్ ఆఫ లివింగ్ ఆర్గనైజర్ తూముల వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం హుజూర్ నగర్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టిటిడి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేయడంతో దిగొచ్చిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు,ఎంపీల సిఫారసు లేఖలను అనుమతిస్తామని అన్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. టిడిపి ప్రభుత్వం సిఫార్సు లేఖలను అనుమతిస్తామని చెప్పి నేటికీ రెండు నెలలు కావస్తున్నా, దానికి సంబంధించిన జీవో విడుదల చేయలేదని తెలిపారు. దీనివల్ల నేటికీ తెలంగాణ ప్రాంత ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానంలో అనుమతించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,టీటీడీ బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు చొరవ తీసుకొని వీఐపీ బ్రేక్ దర్శనంలో సిఫారసు లేఖలను అనుమతించడంతోపాటు,యాత్రికులకు వసతి గృహ సదుపాయం కల్పించాలని కోరారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం



**నాంపల్లి,ఫిబ్రవరి,04(ప్రజాజ్యోతి):** మండలంలోని నేరళ్ళపల్లి గ్రామంలో త్వరలో నిర్వహించబోతున్న మునుగోడు నియోజకవర్గం స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకుని గవర్నమెంట్ పాంప్లెట్ అందజేసి ఎమ్మెల్యే ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు సయ్యద్ గఫార్, ఎస్కే హసేన్, వీరమల శ్రీనివాస్, ఎడ్ల శ్రీశైలం, జెర్రిపోతుల శ్రీధర్, ఎరుకల నాగరాజు, కొండ్రెడి లక్ష్మణ్, ఏడుపుల శ్రీశైలం, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా పై ముందస్తు చర్యలు:ఎంపీఓ



**నడిగూడెం, ఫిబ్రవరి 4 ,ప్రజా జ్యోతి:**
వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా మంచినీటి సరఫరాకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎంపీఓ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని చాకిరాల, శ్రీరంగాపురం గ్రామాలలో మిషన్ భగీరథ ట్యాంక్, పైప్ లైన్లు పనిచేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరా లో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల,పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష మిషన్ భగీరథ సిబ్బంది వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ



**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పుల వేల గొంతులు భారీ సంస్కృతిక ప్రదర్శన గోడపత్రిక ను ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి దుద్దేల గోపికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన లక్ష డప్పుల వేల గొంతులు భారీ సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొండ సూర్యం ,జిల్లా బాధ్యులు పుల్లూరి ఏసోబు, మండల మాజీ అధ్యక్షులు సురేష్, మాజీ సర్పంచ్ కొండ శైలజ, కలకొండ బాలకృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ అమరబోయిన దావీదు, గుండెపంగు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ వేధింపులు తట్టుకోలేక పిఎసిఎస్ ఉద్యోగి చేసుకున్న ఆత్మహత్యాయత్నంపై విచారణ



**నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రజా జ్యోతి:** నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో స్టాఫ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బీరవల్లి సుధాకర్ రెడ్డి చైర్మన్ వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నానని సోమవారం పురుగుల మందుతాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనపై మంగళవారం సంఘ కార్యాలయంలో పిఎసిఎస్ కోదాడ క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ విచారణ చేపట్టారు. విచారణ నివేదికను పై అధికారులకు అందజేస్తామని తెలిపారు.


## ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల ముందస్తు అరెస్టు




**హుజూర్ నగర్ ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి)** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో ఈనెల 7న హైదరాబాద్ నగరంలో జరగనున్న లక్ష డప్పులు వేలాది గొంతులు సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమానికి తరలి వెళ్ళనున్న ఎమ్మార్పీఎస్ నాయకులను మంగళవారం పోలీస్ సిబ్బంది ముందస్తు అరెస్ట్ చేశారు. నాయకులు సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తాల సైదులు, హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు రెడపంగు రాము పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తాల రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎడవల్లి వీరబాబు, పట్టణ ఉపాధ్యక్షులు బండారు శంకర్

# పంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లు సిద్ధం...

### -సర్పంచ్ గుర్తులివే..
### -వార్డు సభ్యులకు గుర్తులివే...




**నిడమనూరు,ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):**గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల గుర్తులు ఖరారు కావడంతో బ్యాలెట్ పేపర్ ముద్రణ కూడా పూర్తయింది. సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులకు బ్యాలెట్ పేపర్ గులాబీ రంగులో, వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్ తెలుపు రంగులో ఉంటాయి. బ్యాలెట్ పేపర్లలో ఆయా గుర్తులతో పాటు చివరగా నోటాకు స్థానం కల్పించారు.

**-సర్పంచ్ గుర్తులివే..**
నోటాతోపాటు 21 గుర్తులతో సర్పంచ్ బ్యాలెట్ పేపర్ ముద్రణ పూర్తయింది. అంతకంటే ఎక్కువ మంది పోటీలో ఉంటే ప్రత్యేకంగా మరో బ్యాలెట్ ముద్రించే అవకాశం ఉంది. ఉంగరం, కత్తెర, బ్యాట్, ఫుట్బాల్, లేడీ పర్సు, టీవీ రిమోట్, టూత్ పేస్ట్, స్పానర్, చెత్త డబ్బా, నల్ల బోర్డు, బెండకాయ, కొబ్బరి తోట, వజ్రం, బకెట్, డోర్, హ్యాండిల్, టీ జల్లెడ, చేతికర్ర, మంచం, పలక, టేబుల్, టార్చిలైట్, బ్రష్, బ్యాట్స్మెన్, పడవ, బిస్కెట్, ఫ్లూట్, చైన్, చెప్పులు, బెలూన్, స్టంప్స్ తోపాటు నోటా గుర్తులు ఉన్నాయి.

**-వార్డు సభ్యులకు..**
వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్ లో నోటాతో కలిపి 21గుర్తులు ఉంటాయి. గౌను, గ్యాస్ పొయ్యి, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, ఈల, కుండ, డిష్ యాంటినా, గరిట, మూత, ఐస్క్రీం, గాజు గ్లాసు, పోస్టు డబ్బా, కవరు, హాకీ కర్రబంతి, నెక్ టై, కటింగ్ ప్లేయర్, పెట్టి, విద్యుత్ స్తంభం, కేటిల్, నోటా గుర్తులు ఉంటాయి.

**-మార్చి 21లోగా ఎన్నికలు పూర్తికావాలి..**
మార్చిలో పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. పంచాయతీ, ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు ఉపాధ్యాయుల విధులు ఉంటాయి. ఎన్నికల కారణంగా విద్యార్థుల చదువు, పరీక్షలకు ఆటంకం కలుగకుండా ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మధ్యలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి మార్చి 21లోగా ఎన్నికలు పూర్తయ్యేలా అడుగులు పడుతున్నాయి. పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో కాకుండా బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉంటే ఒకే విడత లేదా రెండు విడతల్లో ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది. పంచాయతీ ఎన్నికలు విద్యార్థులను గందరగోళానికి గురి చేయకుండా ఎన్నికలు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

# సర్వేల్ మాజీ ఎంపీటీసీ రుద్రాక్షి యాదయ్య మృతి

### - 11 వేల సహాయం చేసిన బిఆర్ఎస్ నేతలు



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రుద్రాక్షి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న రుద్రాక్షి యాదయ్య హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి మృతి చెందారు. పేద కుటుంబానికి చెందిన రుద్రాక్షి యాదయ్య కుటుంబానికి బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో 11 వేల రూపాయలను రెండు 2 క్వింటాళ్ల బియ్యాన్ని మంగళవారం అందజేశారు. మృతుడు రుద్రాక్షి యాదయ్య కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, సర్వేల్ మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు నల్పరాజు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల జంగయ్య, దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షుడు వేనుముల జగన్ రెడ్డి, నాయకులు నల్పరాజు స్వామి, వర్ధన్ నాగార్జున, కట్టెల సత్తయ్య, ఉడుగు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



### - విజ్ఞాన శాస్త్ర ఫలాలను సామాన్య ప్రజలకు అందజేయడంలో మీడియా పాత్ర ఎనలేనిది

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి):** విజ్ఞాన శాస్త్ర ఫలాలను సామాన్య ప్రజలకు అందించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విశేష కృషి చేస్తుందని జనవిజ్ఞాన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక ప్రత్యేకంగా తయారు చేసిన సైన్స్ క్యాలెండర్ ను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కలిసి సూర్యపేట జిల్లా కేంద్రంలో రమేష్ బాబు ఆవిష్కరించారు. ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్తల ఫోటోలు మరియు వారి ఆవిష్కరణలతో కూడిన జై వివి సైన్స్ క్యాలెండర్ ను జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాలలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సైన్సు,పర్యావరణ పరిరక్షణ,సమత,సామాజిక న్యాయం,విద్యా,సాంస్కృతిక రంగాలలో పలు విభిన్నమైన కార్యక్రమాలను జనవిజ్ఞాన నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూన్న ప్రతి సందర్భంలో,సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేయడంలో మీడియా మిత్రుల భాగస్వామ్యం వెలకట్టలేనిదని రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,రిపోర్టర్లు అయితగాని రాంబాబు,బచ్చు పురుషోత్తం,పి. మల్లిఖార్జున్,వేణు,ఉయ్యాల నర్సయ్య,దుర్గం బాలు,తండు వెంకన్న,దోసపాటి అజయ్ గౌడ్ లతో పాటు జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు మరం నారాయణరెడ్డి,మహిళా కార్యదర్శి భట్టు సునీత,పల్లె ఝాన్సీ,గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో సైబర్ నేరాలపై..

# అవగాహన కలిగి ఉండాలి

### -ఎంఎస్ఎమ్ఈ జిల్లా శిక్షకులు సీత లక్ష్మణ్




**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి)** గ్రామీణ ప్రాంతాలలో సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంఎస్ఎమ్ఈ జిల్లా శిక్షకులు సీత లక్ష్మణ్ కోరారు. పురపాలక కేంద్రంలో మంగళవారం గ్రామీణ ప్రాంతాల్లో ఎంఎస్ఎమ్ఈ ఆధ్వర్యంలో ఏపీ ఏసీ సైబర్ సెక్యూరిటీ చరవతం సైబర్ సెక్యూరిటీ పై వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారులు, మహిళలతో పాటు ఆన్లైన్ బిజినెస్ చేసే చీరల వ్యాపారులు చేనేత వ్యాపారులకు చేనేత కళాకారులకు సైబర్ సెక్యూరిటీ నేరాలను ఎదుర్కొనేందుకు వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ఇంటర్నెట్ వ్యవస్థ పై ప్రతి ఒక్కరు ఆధార పడాల్సిన అవక్షత ఉందని వారు తెలిపారు. కానీ కొంతమంది తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అమాయక ప్రజలను సైబర్ నేరాల మోసాలకు గురిచేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆలాంటివి ఎదుర్కొనేందుకు ఈ సైబర్ శిక్షణను ఎంఎస్ఎమ్ఈ సంస్థ అందిస్తుందని ప్రతి ఒక్కరూసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైనర్ సాగర్, ఎంవి రాజ్ కుమార్, స్టేట్ ట్రైనర్ శ్రీ హస్త కళ వీవర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ప్రతినిధులు చిక్క కృష్ణ, డబ్బికార్ సాహెష్, గంజి బసవలింగం వ్యాపారులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు నిస్వార్ధ జీవి, కన్న తండ్రీ, వర్దెల్లి బుచ్చీరాములు

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి):** కార్యకర్తలకు కన్న తండ్రీ లాంటి వారు వర్ధెల్లి బుచ్చి రాములు అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎన్ భవన్ లో జరిగిన బుచ్చి రాములు 6 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంధర్భంగా నెమ్మాది మాట్లాడుతూ బుచ్చి రాములు పేద కుటుంబంలో పుట్టి ఎర్రజెండా చేత పట్టి చిన్నతం లోనే పోరాటాలకు దగ్గరయ్యాడని ఆయన అన్నారు. సూర్యాపేట ఆఫీస్ కార్యదర్శిగా పని చేసి కొద్దీ కాలము లోనే తుంగతుర్తి, సూర్యాపేట ఉమ్మడి డివిజన్ వ్యాపితంగా కూలీ, భూమి పోరాటాలు నడిపి పేద వర్గాలకు అండగా ఉద్యమాలు నిర్మించాడని నెమ్మాది తెలిపారు. పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పని చే శాడన్నారు. 1989-95 వరకు సూర్యాపేట తాలూకాలో జరిగిన నిర్బంధాలు, హత్యలు దాడులు, దౌర్జన్యాలు ఎదుర్కోవడంలో కార్యకర్తలకు మనో ధైర్యం కల్పించడం లో బుచ్చి రాములు పాత్ర మర్వలేనిదన్నారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన కార్యకర్తలను నాయకులుగా తయారు చేయటం లో, కుటుంబాల పట్ల శ్రద్ధ పెట్టడం లో బుచ్చిరాములు ముఖ్య పాత్ర వహించాడు అని అన్నారు. మారుతున్న రాజకీయా పరిస్థితులు, మతోన్మాద ఉదారవాద విధానాలు ముందుకు వస్తున్న సందర్భం లో బుచ్చి రాములు లేకపోవడం పార్టీకి నష్టమని అయన అన్నారు. రానున్న రోజుల్లో కార్మిక కర్షక, ఐక్య పోరాటాలు చేసి కేంద్రము లో ఉన్న బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ప్పుడే బుచ్చి రాములు ఆశయాలు సాధించిన వారౌవుతామని అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, పార్టీ జిల్లా కమిటి సభ్యులు జె. నరసింహారావు, వేల్పుల వెంకన్న, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పిడమర్తిఅశోక్, నందిపాటి సతీష్, యాతాకుల ప్రవీణ్, పి. గోపి, మనోజ్, రవితదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు మాలల సత్తా చూపిస్తాం...

### మాల జేపసీ రాష్ట్ర నాయకులను అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధం

### - మాల మహానాడు రాష్ట్ర నాయకుడు నాగటి జోసెఫ్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 04, ( ప్రజాజ్యోతి ):** రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మాలల సత్తా చూపిస్తామని మాల మహానాడు సోషల్ విభాగం రాష్ట్ర నాయకుడు నాగటి జోసెఫ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చర్చ జరుగుతుందని రాష్ట్ర మాల జేఏసీ నాయకులకు అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ రాష్ట్రంలో 50 లక్షల మంది మాలలు నివసిస్తున్నారు వారికోసం నిరంతరం కష్టపడి జాతికి అండగా నిలిచిన ఉద్యమ నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి మాల ఓట్లు వేసి గెలిపిస్తే మాలలను చిన్నచూపు చూస్తే ఓట్లు వేసి గెలిపించడం తెలిసిన మాకు ఎలా ఓడించాలో కూడా తెలుసన్నారు. మనువాద పార్టీలకు మాలల సత్తా చూపిస్తామన్నారు. అరెస్టు చేసిన మాల మహానాడు నాయకులను వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీల మాల ఎమ్మెల్యేలు ఎంపీలు వెంటనే రాజీనామా చేసి మాల జేఏసీ రాష్ట్ర నాయకులకు అండగా ఉండాలన్నారు. లేదంటే తెలంగాణలో మాల ప్రజా ప్రతినిధుల ఇండ్ల ముట్టడి కార్యక్రమం కూడా చేస్తామన్నారు.

## స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షనీయం

### - బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు.

**మునగాల జనవరి 04 (ప్రజా జ్యోతి): -**
తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన నివేదికను అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేయడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు అన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సబ్ కమిటీ చైర్మన్ ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ కులగనన నివేదిక రాజ్యాంగ సవరణ జరగకపోతే కాంగ్రెస్ పార్టీ పరంగా స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం హర్షనీయమని, ఈ రాజ్యాంగ సవరణను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలను ఆదుకుంటుందని చిమిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం చిమిరియాల గ్రామానికి చెందిన కొల్లూరు పద్మ కు మంగళవారం 31 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును దోనూరు జైపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పని చేస్తున్నది అన్నారు. నిరుపేదల వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేసి ఆదుకుంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సుర్వి ముత్యాలు, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు దౌల గణేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కేశాని రాజు, సుర్వి నరేష్, దౌల నవీన్, మేకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**నాంపల్లి, ఫిబ్రవరి, 04(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోనీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న హైద్రాబాద్ లో జరిగే మాదిగల లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు హాజరై మాట్లాడారు. వర్గీకరణ ద్వారానే మాదిగలకు న్యాయం జరుగుతుందని, అది మందకృష్ణ మాదిగ ద్వారానే సాధ్యమని అన్నారు. ఎస్సి వర్గీకరణ రిజర్వేషన్లపై ఈ నెల 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేయి గొంతుకలు మహాసభ ప్రతి ఒక్కరూ పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బుషిపాక నరేష్ మాదిగ, మాదిగ ఉద్యోగ సంఘం నాయకులు గాదెపాక శ్రీరాములు, వేలాద్రి, సైదులు, బక్క దీవంత, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎదుల్ల యాదగిరి, గాదపాక రవీందర్, నాగరాజు, సంజీవ, ప్రవీణ్, వంశీ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా వెంపటి వెంకటేశ్వరరావు నియామకం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా వెంపటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో బుధవారం హైదరాబాదులోని ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుక్కుల రామకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు ఎలక్షన్ అధికారులు వనమా వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ప్రముఖ పారిశ్రామికవేత్త ఇమ్మడి సోమ నరసయ్య, ఓరుగంటి ప్రభాకర్ జగిని ప్రసాద్, వెంపటి శబరినాథ్, బిక్కుమల్ల కృష్ణ, కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్ వంగవీటి రమేష్, మీలా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ..

### -5.2 గ్రాముల బంగారం, -30 తులాల వెండి

### -రూ. 80 వేల నగదు అపహరణ

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీమన్నారాయణ కాలనీలో చోటు చేసుకుంది. మంగళవారం బాధితుడు ముక్క నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం గత శనివారం నాడు కుటుంబ సభ్యులందరితో కలిసి ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళామన్నారు. తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 5 తులాల 2 గ్రాముల బంగారం, 30 తులాల వెండి, రూ. 80 వేల నగదును తీసుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# వసతి గృహాలలో "పర్యవేక్షణ" కరువు

## వార్డెన్ లకు అదనపు బాధ్యతలు
## అమలుకు నోచుకోని కామన్ మెనూ
## విద్యార్థులకు న్యాయం చేయని పరిస్థితి
## పరీక్షలు దగ్గర పడుతున్నా పట్టింపు కరువు
## వార్డెన్ పోస్టుల భర్తీ ఎప్పుడో.?



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నల్లగొండ జిల్లాలోని ఎస్సీ, ఎస్టి, బిసి సంక్షేమ శాఖల వసతి గృహాలపై వార్డెన్ ల పర్యవేక్షణ కరువైంది. గత కొంతకాలంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ కావడంలేదు. ఖాళీలు ఉన్న చోట వేరే వార్డెన్లకు అదనపు బాధ్యతల్ని అప్పగించి వారితోనే వసతి గృహాల నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. కామన్ మెనూ అమలు, వార్షిక పరీక్షలకు విద్యార్థులు ఎలా సిద్ధమవుతున్నారో గమనించడం వీరికి రెండు చోట్ల కష్టమవుతోంది. పూర్తిస్థాయి న్యాయం చేయలేని పరిస్థితి తలెత్తింది.

**జిల్లాలో 58 ఖాళీలు...**
నల్లగొండ జిల్లాలో 59 సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలు లు ఉండగా అందులో సుమారు 5వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. 59 మంది వసతి గృహ వార్డెన్లకు గాను 27 మంది రెగ్యులర్ వసతి గృహ వార్డెన్లు ఉండగా మిగతా 32 వసతి గృహాల బాధ్యతలను వీరికే అప్పగించి వారితోనే నెట్టుకొస్తున్నారు. ఇక బిసి వసతి గృహాలు 46 ఉండగా అందులో సుమారు 8 వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. బీసీ వెల్ఫేర్ కు సంబంధించి 46 మంది వార్డెన్లకు గాను గత కొంతకాలంగా 27 మంది వార్డెన్ లు ఉండగా గత ఆగస్టు నెలలో జరిగిన బదిలీలలో భాగంగా భువనగిరి జిల్లా నుండి నల్లగొండకు ముగ్గురు వార్డెన్లు వచ్చారు. దీంతో ప్రస్తుతం 30 మంది రెగ్యులర్ వార్డెన్ లు ఉండగా 16 వసతి గృహాలు ఇన్చార్జిలతోనే కొనసాగుతున్నాయి. ఎస్టీ వసతి గృహాలకు సంబంధించి నల్లగొండ జిల్లాలో 31 వసతి గృహాలు లు ఉండగా అందులో సుమారు 3 వేల మంది విద్యార్థులు వసతి పొందుతుండగా 31 వసతి గృహ వార్డెన్లకు గాను 16 మంది రెగ్యులర్ వార్డెన్లు ఉండగా ఐదుగురు కాంట్రాక్ట్ వార్డెన్ లు ఉన్నారు. వీరు గత 2010 నుండి కాంట్రాక్ట్ వార్డెన్లు గా కొనసాగుతున్నారు. మిగతా పది వసతి గృహాలు ఇన్చార్జిల తోనే నడుస్తున్నాయి.

మొత్తం నల్లగొండ జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి 58 వార్డెన్ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయి.

**అదనపు బాధ్యతలతో సతమతం..**
అదనపు బాధ్యతలతో వార్డెన్లు నలిగిపో తున్నారు. వారి రెగ్యులర్ వసతి గృహాలను చూసుకొని ఇంచార్జ్ వసతి గృహాలకు వెళ్లాలంటే సమయం సరిపోక సతమతమవుతున్నారు. అక్కడ చూసుకొని ఇక్కడికి రావాలంటే ఒకరోజు పూర్తయిపోతుందని వాపోతున్నారు. ప్రభుత్వం ఇటీవల కామన్ మెనూ ప్రకటించింది. భోజనం వికటించిన ఘటనలతో పై అధికారుల తనిఖీలు పెరిగాయి. పదవ తరగతి విద్యార్థులను గాడిలో పెట్టాల్సిన సమయమిది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వార్డెన్లు అందుబాటులో ఉంటేనే పిల్లల్ని పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. మంచి ఫలితాలు సాధించాలంటే అన్ని చోట్ల వార్డెన్లు ఉండాల్సిన అవసరం ఉంది.

**భర్తీ ఇంకెప్పుడో...?**
ప్రభుత్వం ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడమే కాకుండా పరీక్ష పూర్తి చేసింది. ఫలితాలను సైతం వెల్లడించింది. కానీ నియామకాలు చేపట్టడంలేదు. మంచి ర్యాంక్ సాధించిన వారు ఎప్పుడు పిలుస్తారా అని ఎదురు చూస్తున్నారు. ఇకనైనా ఖాళీల భర్తీకి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులను వివరణ కోరగా త్వరలో ఖాళీలు భర్తీ అయ్యే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. సరిపడా వార్డెన్లు లేక సతమతమవుతున్నామని కొత్త వార్డెన్ల నియామకం జరిగితే తప్ప విద్యార్థులకు న్యాయం జరిగే అవకాశం లేదని వారు పేర్కొనటం గమనార్హం.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి)**మున్సిపాలిటీలోని ముక్తపూర్ గ్రామంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న హైద్రాబాద్ లో జరిగే మాదిగల లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు వాల్ పోస్టర్ ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు పట్టణ అధ్యక్షుడు మల్లేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ ద్వారానే మాదిగలకు న్యాయం జరుగుతుందని, అది మందకృష్ణ మాదిగ ద్వారానే సాధ్యమని అన్నారు. ఎస్సి వర్గీకరణ రిజర్వేషన్లపై ఈ నెల 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేయి గొంతుకలు మహాప్రదర్శనను ప్రతి ఒక్కరూ పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొండమడుగు మైసయ్య బిమయ్య మల్లయ్య రామచంద్రం మల్లయ్య రాజు రామేశ్వర్ స్వామి నర్సింహ రోశన్ పి. నర్సింహ జగన్ ధనుంజయ ఇస్తరి ధనుంజయ బాలయ్య కుమార్ శ్రీను కృష్ణస్వామి పరమేష్ ఆనంద్ శేఖర్ లింగస్వామి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ డి ఈ కార్యాలయం ఎదుట ధర్నా - రాజేశ్వరరావు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 04, ( ప్రజాజ్యోతి ):** అనర్హులకు ప్రమోషన్లు కల్పిస్తున్నారంటూ నిరసనగా నేడు విద్యుత్ డి ఈ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టనున్నట్లు టీజీ ఈఈ 327 యూనియన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వరరావు తెలిపారు . మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధి లో లైన్ మెన్ గా పనిచేస్తున్న ఓ వ్యక్తికి లైన్ ఇన్స్ స్పెక్టర్ గా అడ్డదా రిలో ప్రమోషన్ ఇచ్చేందుకు స్థానిక అధికారులు లైన్ క్లియర్ చేస్తున్నారని ఆరోపించారు. అనర్హులకు ప్రమోషన్లు ఇస్తే ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామన్నారు. సస్పెండయి రిపోర్ట్ మంచిగా రాయాలని ఏ ఈ ని అసభ్య పదజాలంతో దూషించాడని, ఇదే విషయమై పై అధికారికి సదరు ఎఈ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అతనిపై విజిలెన్స్ విచారణ నిర్ధారించినప్పటి కి చర్యలు తీసుకోకపోగా ప్రమోషన్ ఇవ్వదాన్ని ఖండిస్టిన్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటారు

## - మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు...




**నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రజా జ్యోతి:** 30 సంవత్సరాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్గీకరణ చేయడానికి ఎస్సీ వర్గీకరణ కమిటీకి నాయకత్వం వహించిన గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారికి మరియు అందుకు సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి యావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుందని అన్నారు, వర్గీకరణ విషయంలో దూరదృష్టి కలిగిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారు కమిటీ చైర్మన్గా ఉండడం మూలంగానే ఇది సాధ్యమైందని ఇట్టి చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి ఎన్నంటి ఉంటుందని నడిగూడెం మండల మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల ప్రకటించిన కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా నిరసన, మరియు బడ్జెట్ కాపీలను బస్టాండ్ ఆవరణలో దగ్ధం చేయడం జరిగిందని సిఐటియు మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అన్నారు. ఈ ఆయన మాట్లాడుతూ.. బిజెపి ఇతర ప్రభుత్వాలు ఉన్నచోట రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపులు లేవని, తెలంగాణకు ఊసే లేదని, బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని ఆయన అన్నారు. అట్లాగే రైతు పంటకు కనీస మద్దతు ధర చట్ట ప్రస్తావన లేని బడ్జెట్ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ కుమార్, ఆమనగంటి ఐలయ్య, అర్థం శ్రీనివాస్, ఆమనగంటి శ్రీనివాస్, వేణు, గోపి, పళ్ళ అశోక్, భాస్కర్, సైదులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగను కలిసిన టి.ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి):**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆఫీస్ లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ని కలిసి పద్మశ్రీ అవార్డు పొందినందుకుగాను వారిని కలిసి బొకేలు శాలువాలతో ఘనంగా సన్మానించిన టి.ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అదేవిధంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను కూడా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తప్పెట్ల శ్రీరాములు మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తారీఖున జరగబోయే సభకు లక్ష డప్పులు వేల గొంతుకలు మాదిగలు మాదిగ ఉపకులాల జాతి ఉద్యమానికి టీ ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి జాతిలో పుట్టిన ప్రతి ఒక్కమాదిగ బిడ్డ,మాదిగ ఉద్యోగులు,మాదిగ విద్యార్థులు,ప్రతి ఒక్కరూ సంకకు డప్పు తగిలించుకుని హైద)రాబాద్ నడిబొడ్డు నగరానికి చేరుకుని హైద)రాబాద్ నగరం డప్పుల దరువు తో దద్దరిల్లాలని ఈ డప్పులదెబ్బతో రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగల సత్తా ఏందో తెలవాలని వారు సూచించారు ఏబిసిడి వర్గీకరణ కోసం జాతి అభివృద్ధి కోసం ఎంతటికైనా సిద్ధమని వారు సూచించారు. ఈ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం కోసం ఎంతోమంది మాదిగల బిడ్డలని కోల్పోయామని వారు బాధపడ్డారు. ఈ అంతిమ యుద్ధంలో మాదిగలదే విజయమని వారు అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య మాదిగ,మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు కృష్ణమాదిగకి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి. ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ కుమార్ మాదిగ,సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్ మాదిగ,సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మల్సూర్ మాదిగ,పట్టణ అధ్యక్షులు పిడమర్తి మధు మాదిగ,ఆత్మకూర్ (ఎస్)మండలం ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు పంతం లింగయ్య మాదిగ,చివ్వేంల మండల అధ్యక్షులు ఎడవెల్లి రాము మాదిగ,ఆత్మకూర్ (ఎస్)మండల అధ్యక్షులు బొల్లె అశోక్ మాదిగ,ఆత్మకూరు (ఎస్) మండల ఉపాధ్యక్షులు సూరారపు నాగయ్య మాదిగ, పెన్ పహాడ్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి సందీప్ మాదిగ,దున్న దయాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కలకోవ గ్రామశాఖ అధ్యక్షులుగా పాతకోట్ల బాలయ్య మాదిగ ఏకగ్రీవఎన్నిక

**మునగాల ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి): -**
మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ,ఆధ్వర్యంలో నూతనకార్యవర్గాన్నిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తపల్లి అంజయ్యమాదిగ, హాజరై మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీవారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ ఏ పిలుపు ఇచ్చిన తప్పకుండా హాజరై ఉద్యమంలో భాగస్వాములు కావాలనివారుఈసందర్భంగా కోరారు, గ్రామశాఖ అధ్యక్షులుగా పాతకోట్ల బాలయ్య, గౌరవసలహాదారులుగా: కుడుముల వీరయ్య పెద్దమాదిగ, సిర్రా శ్రీను,కుడుముల బిక్షం,ఉపాధ్యక్షులుగా:సిరా శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా: మునగలేటి నవీన్, ఉపాధ్యక్షులుగా: మంద రాజేష్, గద్దల శ్రీకాంత్,కార్యదర్శిగా: మునగలేటి నాగేష్,సహాయ కార్యదర్శిగా: పడిసిరి నరసింహారావు, సంయుక్త కార్యదర్శిగా: ఉప్పరి సందీప్, కార్యదర్శిగా: సిర్ర వెంకటేశ్వర్లు, కోశాధికారిగా: పాతకోట్ల విక్రమ్, లనుఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో, సిర్ర అంజి, బొడ్డుపల్లి మైసయ్య, సోమపంగు రాములు, పాతకోట్ల నరేష్, బచ్చలకూరి సత్యం, పాతకోట్ల లక్ష్మీనారాయణ, మునగలేటి వెంకటేష,తదితరులు పాల్గొన్నారు,



# నర్సరీ ఆకస్మిక తనిఖీ

- అధికారులు పారదర్శకంగా పనిచేయాలి
- పంచాయతీ పూర్తి వివరాలు కార్యదర్శులకు తెలిసి ఉండాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి):** అధికారులు పారదర్శకంగా పనిచేసి గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు (ఎస్) మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గర్భిణీలకు అవగాహనపరిచి ప్రభుత్వ దవాఖానాలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డి వార్మింగ్ డే మండలంలోని అందరి పిల్లలకు అందే విధంగా చూడాలన్నారు. మందుల స్టాకు వివరాలు డాక్టర్ మౌనిక ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అంగన్వాడి సిబ్బంది గర్భిణీలకు,పిల్లలకు పోషకాహారం వందేళ చర్యలు తీసుకోవాలన్నారు. శ్యామ్ప్యూమ్ పిల్లల వివరాలు రిజిస్టర్లో నమోదు సక్రమంగా లేకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సంఘాలలో డబ్బులు ఎవరు దుర్వినియోగం చేసిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపిఎమ్ మంజులకు తెలిపారు. మండలంలో పంటల వివరాలు,రైతులకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా చూడాలని వ్యవసాయ అధికారి దివ్య ను కలెక్టర్ ఆదేశించారు. రైతు వేదికలు మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ కార్యదర్శులకు తెలిపారు. గ్రామాల వారిగా త్రాగునీటి వివరాలు ట్యాంకుల సామర్థ్యం కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారి రవికుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ముందుగా దాచారం నర్సరీని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ కూడా బాధ్యతగా చేపట్టాలని,పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ నాయక్,తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్,ఎంపీడీవో,ఎంపీ ఓ రాజేశ్వర్,ఏపీవో ఈశ్వర్,ఏపీఎం మంజుల,వ్యవసాయ అధికారి దివ్య,పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి రాహుల్,డి ఈ గోపి,అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుంగిన చౌటపల్లి చెరువు కట్ట



- కాంటాక్ట్ నిర్లక్ష్యంతో నాసిరకంగా నిర్మాణం
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు

**మఠంపల్లి ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన అకాల భారీ వర్షానికి చెరువు కట్టకు గండ్లు పడ్డాయి. ఈ గండ్లు పడ్డ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండు కోట్ల 30 లక్షల రూపాయలు కేటాయించినారు. మండల పరిధిలో ఉన్న చౌటపల్లి చెరువు కట్ట స్వల్పంగా కృంగింది. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెరువు కట్టకు ప్రమాదం పొంచి ఉందన్నారు. నాసిరకం నిర్మాణం చేపట్టడం వలన గత కొన్ని రోజులుగా కాంట్రాక్టు నిర్లక్ష్యంతో చెరువుకట్ట కృంగిందని గ్రామ ప్రజలు ఆరోపించారు. చెరువు కట్ట నిర్మాణం నాసిరకం లేకుండా పటిష్ట నిర్మాణం చేయాలని గ్రామ ప్రజలు అనేకసార్లు అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని గ్రామ ప్రజలు తెలిపారు. కృంగిన చోట గండి ఏర్పడితే చెరువు కట్టలో ఉన్న నీళ్లని బయటకు వరదలు వచ్చి మళ్లీ పొలాలు జల సమాధి అయ్యే అవకాశం ఉందని తక్షణమే అధికారులు స్పందించి కుంగిన చోట మరమ్మతులు నిర్వహించి పటిష్ట నిర్మాణం చేపట్టాలని, ఆ కాంట్రాక్టు లైసెన్స్ రద్దు చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

## ప్రమాదకరంగా జియో కేబుల్ గుంతలు

**మఠంపల్లి ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి మఠంపల్లి మండలంలో జియో కేబుల్స్ గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారాయని స్థానికులు ఆరోపించారు. మండలంలోని మఠంపల్లి నుంచి కృష్ణాపురం వరకు, రఘునాథపాలెం నుంచి గుండ్లపల్లి వరకు పెద్ద పెద్ద గోతులు తీసి వదిలివేయడంతో రాత్రిపూట ప్రయాణంలో ఎదురుగా వచ్చే లైటింగ్ ఫోకసికి గుంతలు కానరాక వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయని సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తగు చర్యలు తీసుకోవాలని రఘునాథపాలెం గ్రామస్థులు కోరుతున్నారు.**



## బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలి

### - జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు పొనుగోటి రంగా.



**మునగాల జనవరి 04 (ప్రజా జ్యోతి): –** రానున్న స్థానిక సంస్థ సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో బీసీలకు ఉన్నటువంటి సిట్టింగ్ స్థానాలును అలాగే ఉంచి అదనంగా కనీసం 42% రిజర్వేషన్ కల్పించాలని సూర్యాపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పోనుగోటి రంగా ప్రభుత్వాన్ని కోరారు. బీసీలకు అన్యాయం జరిగితే ఎలాంటి పోరాటాలకైనా వెనకాడేది లేదని డిమాండ్ చేశారు.

## మాజీ సర్పంచ్ జ్ఞాపకార్థం దేవాలయానికి రథం అందజేత.

### :-శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయ అధ్యక్షులు తూముల వీరస్వామి.



**మునగాల జనవరి 04 (ప్రజా జ్యోతి): –** మునగాల మండల కేంద్రానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ దేవర వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె అల్లుడు గజ్జేల అనూష–సంతోష్ రెడ్డిలు 1,50,000 విలువగల స్వామి వారి ఊరేగింపు కు దేవాలయానికి దాతగా ఇచ్చినట్లు శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ అధ్యక్షుడు తూముల వీరస్వామి తెలిపారు. రథసప్తమి సందర్భంగా తయారు చేసినటువంటి రథమును దిష్టి పూజ చేసిన అనంతరం దేవాలయ కమిటీకి అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి గంధం అంజయ్య మరియు గ్రామ పెద్దలు ఉప్పుల జానకి రెడ్డి, పీవీడి ప్రసాద్ ,ఎల్వి ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు శర్మ, వేట సైదారావు,పోటు రామకృష్ణ, వేణు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి




**నారంపల్లి ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల గిరిజన శక్తి ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ మండల ఎమ్మార్వో లావూరి మంగ కి మండల గిరిజన శక్తి ఈశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ పై అధికారులకు నివేదిక సమర్పించి సెలవు మంజూరు చేసేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి మండల కార్యదర్శిలు మాలోతు నరసింహ నాయక్ బానోతు కొండ నాయక్ గిరిజన శక్తి నాయకులు భూక్య నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**తిరుమలగిరి ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** తిరుమలగిరి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రజాజ్యోతి రిపోర్టర్ మల్లెపాక కృష్ణ పుట్టినరోజు సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పేరాల నరేష్ బాకీ సజ్జన్ దేశ గాని నవీన్ మధు తదితరులు పాల్గొన్నారు